క్లుప్తంగా

ఆలయ ఆధునికీకరణకు రూ.లక్ష విరాళం

వైరారూరల్: మండలంలోని స్టేజీపినకపాక గ్రామంలోని రామాలయ ఆధునికీకరణ నిమిత్తం వైరాకు చెందిన వేమూరి సత్య నారాయణ, స్వరూపరాణి దంపతులు రూ.లక్షను విరాళంగా అందించారు. సర్పంచ్ బెల్లంకొండ పుల్లంరాజు, గుడిమెట్ల మోహన్ రావు, తుమ్మలపల్లి కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భోజన కార్మికుల సమ్మె

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నుంచి నిరవధిక సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల కోసం తీసుకొచ్చిన జీఓ నెం.8 అమలు చేయటం లేదని, పెరిగిన ధరలతో పోలిస్తే ఆ వేతనం ఎటూ సరిపోదన్నారు.

ఆర్థికసాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి షేక్ బాబర్‌కు ఉన్నత చదువుల నిమిత్తం పరిశ సీతారత్నం ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 15 వేల ఆర్థిక సాయంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పరిశ పుల్లయ్య, అధ్యాపకులు బాబురావు, సురేష్, అనిల్‌కుమార్, శ్రీకాంత్, రోషన్‌బీ, సుమతి, శ్రీనివాసరావు, మధు, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

మధిరరూరల్: మండల పరిధిలోని ఆత్కూరు క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముప్పా దుర్గాప్రసాద్, విజయ శ్రీల కుమారుడు ఎన్ఆర్ఐ సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు వెలగపూడి పూర్ణ, డాలు కృష్ణ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

బోనకల్: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ సభ్యులు ఎస్‌కే.ముక్తార్‌పాషా వర్ధంతి సభ వాడవాడలా నిర్వహించి జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని రాపల్లి గ్రామంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు ఎం.గిరి, బెజవాడ రోషయ్య, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

కల్లూరు రూరల్: కల్లూరు మండలంలోని చెన్నూరు పంచాయతీలో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు మంగళవారం ప్రారంభించారు. పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరావు, ఎంపీటీసీ జీనుగు శ్రీనివాసరావు, యశోద, అప్పారావు, వెంకటకృష్ణ, కృష్ణయ్య, రంజిత్, ప్రభాకర్‌రావు, కాటయ్య, రాజ, మధు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

ఎర్రుపాలెం: తెలంగాణ సాయుధ పోరాట త్యాగాల వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు అన్నారు. మండలంలోని మీనవోలు, రేమిడిచర్ల గ్రామాల్లో మంగళవారం రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించారు. అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య,నాయకులు రామిశెట్టి సురేష్, షేక్ నాగుల్‌మీరా, మొహిద్దిన్, వెంకటరామయ్య, పుల్లయ్య, అంకాలరావు, హుస్సేన్‌రావు, నాగులవంచ వెంకట్రామయ్య, లగడపాటి అప్పారావు, వెంకటనరసయ్య, సంజీవరావు, గామాసు జోగయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

సత్తుపల్లిటౌన్: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, సంస్థ లాభాలకు కారకులైన కార్మికులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని పీఎస్‌సీడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావలీ డిమాండ్ చేశారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ నుంచి 30 వరకు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కోశాధికారి వై.పుల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎ.శరత్ పాల్గొన్నారు.

పచ్చదనానికి ప్రాధాన్యత

కల్లూరు: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక స్త్రీశక్తి భవనంలో పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.రవికుమార్ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం.వెంకటరామారావు, సీసీలు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

గం.. గం.. గణపతి



మధిర: ఇల్లూరులో గణపతి పూజలు నిర్వహిస్తున్న ముస్లిం దంపతులు



కారేపల్లి: బీసీ కాలనీలోని గణేష్ మండపంలో పూజలు చేస్తున్న స్థానికులు

వైభవంగా వినాయక చవితి వేడుకలు

● గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వాడవాడల్లో వినాయక చవితి సంబురాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. తెల్లవారుజాము నుంచే ఇళ్లల్లో పూజలు నిర్వహించి ఆలయాలకు వెళ్లారు. మండపాలను భారీ సెట్టింగులతో ఆకర్షణీయంగా అలంకరించారు. వివిధ రూపాల్లో భారీ గణపతి విగ్రహాలను మేళ తాళాల నడుమ మండపాల వద్దకు తీసుకొచ్చి ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: వాసవీగణపతిని దర్శించుకున్న ఏసీపీ రామానుజం



సత్తుపల్లిటౌన్: గణేష్ మండపంలో చంద్రయాన్ నమూనాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సండ్ర



ముదిగొండలో..



వైరా: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్



ఏన్కూరులో..



ఎర్రుపాలెం: బుచ్చిరెడ్డిపాలెంలో..



వైరారూరల్: కొండకొడిమలో..



పెనుబల్లి : బయ్యన్నగూడెంలో..



సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో కమాండెంట్ పి.వెంకటరాములు దంపతులు..



తల్లాడ: ఎన్టీఆర్ నగర్‌లో..



కొణిజర్లలో..



చింతకానిలో..



బోనకల్: ముష్టికుంట్లలో..

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్

ఏన్కూరు: బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని నూకలంపాడు, జన్నారం గ్రామాల్లో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరెం వరలక్ష్మీ, శెట్టిపల్లి వెంకటేశ్వరావు, బాణోతు సురేష్‌నాయక్, మేడ ధర్మారావు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



పరిశీలిస్తున్న చైర్మన్ మహేష్, కమిషనర్ సుజాత

సత్తుపల్లిటౌన్: పట్టణంలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేష్, పర్వతనేని వేణు, కోట రాజ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

ముదిగొండ: మండలంలోని బాణాపురం, వల్లభి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు కైలాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలలోపు మగపిల్లలకు వివాహం చేయొద్దని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ ఆవుల రమా, ఉపసర్పంచ్ చింతకాయల రామారావు, మాజీ ఎంపీటీసీ పచ్చా సీతారామయ్య, హెచ్‌ఎం, కార్యదర్శులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



వేంసూరు: గల్లా సత్యనారాయణను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

పెనుబల్లి : బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అన్నారు. మంగళవారం పార్టీ మండలాధ్యక్షుడు బొర్రా నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బూత్ కమిటీలను పటిష్ఠం చేయాలని, రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను సూచించారు.

వేంసూరు: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మండలంలో పర్యటించి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని సూచించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన మట్టా ప్రసాద్‌ను, జిల్లా అధ్యక్షులు రెండేళ్ల పూర్తి చేసుకున్న గల్లా సత్యనారాయణ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, మండలాధ్యక్షుడు పర్సా రాంబాబు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, సంస్థాగత కార్యదర్శి విష్ణుకాంత్, ఓరుగంటి రాము, మరీదు భాను, బాణోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల హామీపై అవగాహన

వైరారూరల్: హైద్రాబాద్‌లోని తుక్కుగూడ విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించి ఆరు డిక్లరేషన్‌పై కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం మండలంలోని గన్నవరం గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి, ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సొంత ఇళ్ల లేని వారికి స్థలంతో పాటు రూ. 5 లక్షల నగదు, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, వృద్ధులకు చేయూత తదితర పథకాలను అమలు చేయనున్నట్లు వివరించారు. మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాలోతు రాందాస్ నాయక్, బాణోతు బాలాజీ, శీలం వెంకటనర్సిరెడ్డి, పాలకుర్తి నాగేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, తాళ్లూరి చంద్రప్రకాష్, స్వర్ణ నరేంద్ర పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

క్రైం కార్నర్

దాడికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

కారేపల్లి: భూ తగదా విషయంలో దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని సూర్యతండా గ్రామానికి చెందిన జర్పుల భగవాన్ దాస్, జర్పుల రాంచంద్‌ల ఇరువురికి ఈ నెల 10న జరిగిన ఘర్షణలో భగవాన్‌దాస్‌పై రాంచంద్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ మేరకు రాంచంద్‌పై కారేపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా, మంగళవారం అరెస్టు చేసి ఖమ్మం జైలుకు జుడిషియల్ రిమాండ్ కింద తరలించినట్లు సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

వైరా: డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి మధిర ఫస్ట్ క్లాస్ జ్యూడిషన్ మేజిస్ట్రేట్ కార్తీక రెడ్డి మంగళవారం రూ. 10 వేలు జరిమానా విధించారు. ఈనెల 17న వైరా ఎస్సై మేడా ప్రసాద్ వైరాలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా కొణిజర్లకు చెందిన గుడిమల్ల శ్రీనివాస్ మద్యం తాగి అతి వేగంగా తన బైక్ నడుపుతున్న క్రమంలో ఎస్సై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. దీంతో మంగళవారం మధిర ఫస్ట్‌క్లాస్ జ్యూడిషన్ మేజిస్ట్రేట్ కార్తీక రెడ్డి శ్రీనివాస్‌కు జరిమానా విధించారు.

రెండు వాహనాలు ఢీ, నలుగురికి గాయాలు

సత్తుపల్లిరూరల్: రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కాకర్లపల్లిలో మంగళవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం వివరాలిలా ఉన్నాయి. గంగారం గ్రామానికి చెందిన ఈర్ల రవి, మాన్యం మాధవి, బత్తుల బాలకృష్ణ ద్విచక్రవాహనంపై దమ్మపేట మండలం బాలరాజు గూడెం నుంచి సత్తుపల్లి వైపునకు, కాకర్లపల్లికి చెందిన కొమరం కృష్ణ ద్విచక్రవాహనంపై కాకర్లపల్లికి వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాల వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితే, వీరిలో మాధవి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

సీసీ రోడ్డు తొలగింపు

మధిర: మధిరలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆల భూమిలో మున్సిపల్ అధికారులు రోడ్డు నిర్మించారని పేర్కొంటూ దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం రోడ్డును తవ్వించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారి సమత మాట్లాడుతూ ఆలయ భూమిలో రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. దీంతో రహదారిని తొలగించినట్లు చెప్పారు.

టీడీపీ నాయకుల దీక్షలు, ర్యాలీ



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మధిర/వైరా/ఎర్రుపాలెం: మాజీ సీఎం చంద్రబాబునాయుడును అరెస్టు గర్హనీయమని ఆరోపిస్తూ టీడీపీ నాయకులు మధిర, ఎఎర్రుపాలెంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. మధిరలోని దీక్ష శిబిరంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడగా కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. నాయకులు మల్లాది హన్మంతరావు, చేకూరి శేఖర్ బాబు, గద్దం రమేష్, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్‌కుమార్, మరీదు బరకయ్య పాల్గొన్నారు. కాగా, ఎర్రుపాలెంలో జరిగిన దీక్షలో దోమందుల సామేలు, గురిజాల సత్యనారాయణ, గోసు రామారావు, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ మోహన్‌రావు, జవ్వాజి భాస్కరరావు, లాలు, మస్తాన్, శీలం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇక వైరాలో టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

చర్చి వార్షికోత్సవం



ప్రార్థనలు చేస్తున్న సుధాకర్, తదితరులు

తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామంలో మంగళవారం ఆర్‌సీఎం చర్చి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు, నల్లగొండ శంకర్, సేకు కృష్ణ, సూరిబాబు, రాంబాబు, మూకర వంశీ, గోపాలకృష్ణ, బోళ మాదవరావు, కృష్ణారావు, కిన్నెర శ్రీనివాసరావు, మంగపతిరావు, కొండా దర్గయ్య, ధరవాత్ నాగరాజు పాల్గొన్నారు.

నకిలీ ఓటర్లను తొలగించాలి

కల్లూరు: నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ఆర్‌డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేసారు. నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్, యాసా వెంకటేశ్వరరావు, మట్టూరి జనార్దన్, యంగళ సురేష్, ఎస్‌కే.మైబు, అభిలాష్, నేపాల్ కృష్ణ, జమలయ్య, ఎక్కిరాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం అందించాలి

బోనకల్: నాగపూర్–అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భూనిర్వాసితులకు పరిహారం అందించాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తూటికుంట్ల గ్రామంలో భూనిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరిపి రైతులను ఒప్పించాలి కాని బలవంతం చేసి కోర్టులో డబ్బులు డిపాజిట్ చేస్తామని అప్పుడు కోర్టు నుండి డబ్బులు తీసుకోవాల్సివస్తుందని బెదిరించడం సరికాదన్నారు. భూనిర్వాసితులకు న్యాయమైన ధర నిర్ణయించేంత వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కన్వీనర్ తక్కెళ్లపాడు భద్రయ్య, నాయకులు రమేష్, పాపినేని రామనర్సయ్య, మామిళ్ల శ్రీధర్, రవీంద్ర, వెంకటేశ్వరరావు, వీరయ్య, నోముల పుల్లయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

మధిర: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ, జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ, కనకపుడి శ్రీను మాదిగ, ఎస్‌కె.దస్తగిరి, పుల్లయ్య, వరయ్య, వేల్పుల పవన్ కళ్యాణ్, నరసింహారావు, శ్యామ్, రత్నాకర్ పాల్గొన్నారు.

ముదిగొండ: స్థానిక తహసీల్ ఎదుట నిర్వహించిన దీక్షలో ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొలికపొంగు వెంకట్రావు, గూడూరు వీరస్వామి, జొన్నలగడ్డ మునేష్, రామకృష్ణ, నిమ్మకాయల రాజు, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: స్థానిక తహసీల్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఎంఎస్పీ మండల కోకన్వీనర్ కొమ్ము జాన్‌రాజ్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ గుండ్ల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: స్థానిక తహసీల్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఎంఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు తడికమళ్ల వందనం, ముత్తారావు, శ్రీనివాసరావు, లక్ష్మణ్, తాళ్ల అర్జున్, అశోక్ పాల్గొన్నారు.

కల్లూరు: ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి నల్లగట్ల వేణు, వెంకటేశ్వర్లు, కంచెపోగు సురేష్, కృష్ణ, నాగరాజు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

బోనకల్: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మహాత్మాజ్యోతీబాపూలే గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. అండర్ 16, 18 విభాగాల్లో హైజంప్, షార్ట్‌పుట్‌లో జిల్లా స్థాయిలో గెలుపొందారు. కరీంనగర్‌లో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ సుష్మ, పీఈటీ వెంకట్రావు తెలిపారు.

ఏన్కూరు: ఇటీవలే జరిగిన మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీల్లో మండల పరిధిలోని తూతకలింగన్నపేటలోని గుడ్‌న్యూస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్–14, అండర్ –17 విభాగంలో కబడ్డీ, వాలిబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ బ్రిటో, పీఈటీ లక్ష్మణ్ అభినందించారు.


ఆయుర్వేద వైద్య శిబిరం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలో మంగళవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో పలు వ్యాధులతో బాధపడుతున్న 83 మంది రోగులకు డాక్టర్ వెంకట్‌లాల్ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆయుష్ వైద్యంపై కరపత్రాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరికూటి సురేష్, హెల్త్ అసిస్టెంట్ సాయిరెడ్డి, ఏఎన్‌ఎం రత్నమాల, ఫార్మాసిస్టు శ్రీనివాసరావు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



మధిర: కళ్లకు గంతలు కట్టుకుని నిరసన..



కల్లూరు: మోకాళ్లపై కూర్చుని..

మధిర/కల్లూరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. కల్లూరు మండలకేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు మోకాళ్లపై ఉండి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్.ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642